## ప్రభుత్వ కార్యదర్శిని కలిసిన

- సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్



సుల్తానాబాద్, అక్టోబర్ 13, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ న్యాయ వ్యవహారములు శాసన వ్యవహా రములు న్యాయ పాలన న్యాయశాఖల ప్రభుత్వ కార్యదర్శిని పెద్దపల్లి జిల్లా వాలీ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, సుల్తానా బాద్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ ముత్యాల రవీం దర్ కలిశారు. శుక్రవారం ఆయన హైదరా బాద్‌లో ప్రభుత్వ కార్యాలయం కలిసి పెద్దపల్లి జిల్లా వాలీబాల్ క్రీడా అభివృద్ధికి, ఇతర క్రీడల అభివృద్ధికి ప్రభు త్వం ద్వారా సహ కారం అందించాలని ఈ సందర్భంగా కోరినట్లు ఆయన పేర్కొన్నారు.

## పెద్దపల్లి నియోజకవర్గం సొంతగూటికి తిరుమల్‌రావు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దాసరి



సుల్తానాబాద్, అక్టోబర్ 13, (మనం న్యూస్) : సుల్తానాబాద్ మండలం నర్సయ్యపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు తిరుమల్ రావు శుక్ర వారం తిరిగి సొంత గూటికి చేరారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన తిరుమల్‌రావు 48 గంటలకే తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తిరుమల్ రావుకి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు, మార్కెట్ చైర్మెన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, వైస్ చైర్మెన్ మహిపాల్‌రెడ్డి, గరిగంటి కుమార్ బా బు తదితరులున్నారు.

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక చేయూత

- మరణించిన ఫోటోగ్రాఫర్ కుటుంబానికి రూ.1,69,000 అందజేత



సుల్తానాబాద్, అక్టోబర్ 13, (మనం న్యూస్) : సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ ఉట్కూరి రమేష్ (రాజు)అకాల మరణం చెందగా తెలంగాణ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సహకారంతో పెద్దపల్లి జిల్లా అసోసియేషన్, సుల్తానా బాద్ మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో కుటుంబ భరోసా పథకం ద్వారా 1,69,000 రూ. వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రెడ్డి భాస్కర్, జిల్లా ప్రధా న కార్యదర్శి పోగుల విజయ్‌కుమార్, జిల్లా కోశాధికారి వనపర్తి శ్రీని వాస్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఎల్ల రాజు,జిల్లా గౌరవ సల హాదారులు కుర్మ రమేష్, జిల్లా ఆర్గనైజర్ ఏదుల్ల సంపత్, కోశాధికా రి రాపోలు తిరుపతి, తూర్పాటి శ్రీనివాస్, గంధం రాజేష్,రామకృష్ణ, సంజీవ్, శ్రీనివాస్, శశి, శ్రీకాంత్, సతీష్, టింకు, శివ, రఘు, రాకేష్ లతో పాటు పలువురు ఫోటో, వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



సుల్తానాబాద్, అక్టోబర్ 13, (మనం న్యూస్) : సుల్తానాబాద్ మండలం, చిన్నకల్వల గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పు చ్చుకున్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితర సంఘాలు అయిన అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాల్వల రాములు, అంబేద్క ర్ కమిటీ సభ్యులు కాల్వల సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ చుక్క రా జయ్య, మాజీ వార్డు సభ్యులు కాల్వల రమేష్ అలాగే దాదాపు 170 మందికిపైగా పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు, టీపీసీసీ ఉపాధ్యాక్షులు చింతకుంట విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరా రు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహ ర్నిశలు కష్టపడాలని విజయరమణారావు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హమాలీలకు దసరా బోనస్


- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్



పెద్దపల్లి, అక్టోబర్ 13, (మనం ప్రతినిధి): జిల్లా ఫౌర సరఫరాల సంస్థలో పనిచేస్తున్న హమాలీలకు జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసా ద్‌లాల్ శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో దసరా బోనస్ చెక్ లను అందజేశారు. జిల్లా ఫౌరసరఫరాల సంస్థలోని మూడు మండల స్థాయి స్టాక్ పాయింట్లలో పనిచేసే 79మంది హమాలీలకు, ముగ్గురు స్వీపర్లకు మొత్తం 82మందికి ఒక్కొక్కరికి 6వేల 500రూపాయలు చొ ప్పున దసరా బోనస్ చెక్ లను అదనపు కలెక్టర్ అందజేశారు. అలాగే ప్రతి ఒక్క హమాలీకు స్వీపర్లకు రూ. 800 రూపాయలు స్వీట్స్ కొరకు అందజేసి, హమాలీలకు, స్వీపర్లకు అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధి కారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ

- అడుగడుగునా నీరాజనం పడుతున్న ప్రజలు
- గడప గడపకు కాంగ్రెస్ పార్టీ
- హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో
- మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు విజయరమణారావు





పెద్దపల్లి, అక్టోబర్ 13, (మనం ప్రతినిధి): స్థానిక ఎమ్మెల్యే నిరంకుశ పాలన, నిలువు దోపిడీలతో పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రజలు విసిగిపోయారని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణారావు ధ్వజమెత్తారు. హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ, పల్లె పల్లెకు విజ్జన్న అనే నినాదంతో ఓదెల మండలంలోని మడక గ్రామంలో పాదయాత్రలో ప్రతి గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను శుక్రవారం ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు జలపతిరెడ్డి, పెరవేణి పెద్ద సమ్మయ్య, నోముల కార్తిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు విజయరమణారావు సమక్షంలో చేరారు. వారికి కాంగ్రెస్‌పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడి గొంగళి అక్కడే ఉందని, ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన అభివృద్ధి చెప్పుకోలేక, ఓట్లు అడగలేక కేసీఆర్ పేరును అడ్డం పెట్టుకొని ఓట్లను అభ్యర్థించడం, స్థానిక ఎమ్మెల్యే అసమర్థత ప్రజలందరికి అర్థం అవుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో కేసీఆర్‌ను, పెద్దపల్లి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యేను ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరని అన్నారు. తరుగు పేరిట రైతుల వద్ద కటింగ్ ను అరికట్టకుండా, మిల్లర్లతో కుమ్మక్కై రైతులందరిని నిలువు దోపిడి చేసిన స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిపై మండిపడ్డారు. పెద్దపల్లి ప్రజలు చైతన్యవంతులని, ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కారు పార్టీనీ, స్థానిక ఎమ్మెల్యేను రాజకీయంగా బొందపెట్టక తప్పదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు రాకుండా ఉంటాయని, కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలందరికి అండగా నిలిచి గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా ప్రజలకు హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఓదెల మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,గ్రామ మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి

- అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, అక్టోబర్ 13, (మనం న్యూస్): బొగ్గు బాయిలు మూతపడితే గోదావరిఖనికి భవిష్యత్తు లేదనే నానుడిని దూరం చేసి, గోదావరిఖనికి అనంతమైన భవిష్యత్తును కల్పించాలని, రామగుండం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రి పైనున్న దుర్గా మల్లేశ్వర స్వామిని దర్శించుకుని భవానీ దీక్ష స్వీకరించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా శరన్నవరాత్రుల ను పురస్కరించుకొని నవరాత్రి దీక్షలు, గత నాలుగు సంవత్సరాలుగా భవాని మండల దీక్షను స్వీకరిస్తున్నానన్నారు. రామగుండం నియోజకవర్గంలోని సకల జనులు, నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న సీఎం కెసిఆర్, రాష్ట్ర మంత్రులు కేటీఆర్, కొప్పుల ఈశ్వర్ లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశానన్నారు. వారి సహకారంతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గంలో శాశ్వత ఉద్యోగ, ఉపాధి, సౌకర్యాలను కల్పించానన్నారు. 500 కోట్లతో మెడికల్ కళాశాల, 30 కోట్లతో ఐటి, ఇండస్ట్రియల్ పార్క్‌ఏర్పాటు, 26 కోట్లతో సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నిర్మాణం, 300 కోట్లతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంతోపాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. కెసిఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలందరికీ మరింత సేవలందించే విధంగా దీవించాలని, కేసీఆర్ కి ప్రజల సంపూర్ణ మద్దతు ఉండాలని స్వామివారిని వేడుకున్నానన్నారు. నియోజకవర్గంలో ఎటుచూసినా గణనీయమైన అభివృద్ధి కంటికి కనబడుతోందని, అదే తన పాలనకు నిదర్శనమన్నారు. అభివృద్ధి కొనసాగింపు కోసం రానున్న ఎన్నికల్లో ప్రజలంతా తనను ఆశీర్వదించాలని కోరారు.

## పువ్వుల్ని దేవతలా పూజించడమే బతుకమ్మ పండుగ

- కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఫాదర్ అశోక్




సుల్తానాబాద్, అక్టోబర్ 13, (మనం న్యూస్) : దేవుళ్లను పూలతో పూజించడం సర్వసాధారణం, అదే పువ్వులను దేవతలాపూజించే పండుగ బతుకమ్మ పండగ అని సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఫాదర్ తుమ్మ జోసెఫ్ అశోక్ పేర్కొన్నారు. దసరా సెలవులు ప్రారంభం కాబోతున్నందున నేపథ్యంలో పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంభరాలు కులమతాలకతీతంగా అత్యంత వైభవంగా ఫాదర్ అశోక్ ఆధ్వర్యంలో చిన్నారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుపుకునే పండుగల్లో దసరా పండుగకు ఒక ప్రత్యేక స్థానం ఉందనీ,ఈ పండుగను ప్రస్తుత రోజుల్లో ఒక్క తెలంగాణాకే పరిమితం కాకుండా ఇతర రాష్ట్రాలతో పాటు ప్రపంచం మొత్తం జరుపుకుంటున్నారని తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి ఉపయోగించే పూలకు కూడా ఒక విశేషం ఉందన్నారు. ఔషధ గుణాలు ఉన్న పువ్వులను బతుకమ్మలుగా పేర్చడం కోసం ఉపయోగిస్తారన్నారు. తంగేడు, గునుగు, బంతి, చేమంతి, కట్ల, సంపెంగ, మొల్ల, సీత జడలు,రుద్రాక్ష,పోక బంతి, మల్లె మందార, మరువం, పారిజాతం, కమలం, తామర, గన్నేరు గుమ్మడి, గులాబీ, పట్టుకుచ్చులు పూలతో చక్కగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ సంబరాలను జరుపుకుంటారన్నారు. ఇలా పేర్చిన బతుకమ్మలతో మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ ఆడి అనంతరం నీళ్లలో నిమజ్జనం చేయడంతో ఆ నీళ్లకు పూలలో ఉన్న ఔషధగుణాలు వచ్చి నీళ్లు అమృతంలా మారతాయని వివరించారు. అనంతరం చిన్నారులు చక్కగా పేర్చిన బతుకమ్మలతో సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ఆడుతూ పాడుతూ చేసిన నృత్యాలు చూపరులను అబ్బురపర్చాయి. కార్యక్రమంలో అసిస్టెంట్ ఫాదర్ వినయ్, పాఠశాల సిబ్బందితో పాటు, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం అందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సెలవుల్లో తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## అవినీతికి, ఆడబిడ్డ ఆత్మగౌరవానికి జరుగుతున్న ఎన్నికలు

- న్యాయం, ధర్మాన్ని గెలిపించండి
- ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి



గోదావరిఖని, అక్టోబర్ 13, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గంలో అవినీతికి, ఆడబిడ్డ ఆత్మ గౌరవానికి ఎన్నికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో రామగుండ నియోజకవర్గము నుండి బరిలో నిల్చుంటున్న కందుల సంధ్యారాణి శుక్రవారం గోదావరిఖని 5 ఇంక్లైన్ ఎరియాలో గడప గడపకి ప్రచారాన్నీ చేపట్టారు. సంధ్యారాణికి మహిళలంతా పెద్ద ఎత్తున మంగళ హరతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడారు. రానున్న ఎన్నికలలో మహిళకి అవకాశం ఇవ్వడానికి రామగుండం ప్రజలంతా సిద్ధంగా ఉన్నామని, మీకు అండగా ఉండి గెలిపించుకునే భాద్యతని మేము తీసుకుంటామని అన్నారు. రామగుండం నియెజకవర్గం నుండి బరిలో ఉంటున్న తనకి ఒక మహిళగా అవకాశం కల్పించాలని ఇంటి ఇంటికి తిరుగుతూ తన ప్రచారాన్నీ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ ఎన్నీకలలో న్యాయం, ధర్మాన్నీ గెలిపించాలని, నీతిగా నిజాయితీగా పని చెయ్యడానికి సిద్దంగా ఉన్నానని ప్రజలని ఈ సంధర్భంగా కోరారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అవినీతి సొమ్ముతో వందల కోట్లకి పడగలెత్తి రామగుండం నియొజకవర్గాన్నీ అవినీతి మయం చేసారని ఆరోపించారు. అలాంటి వారికి రానున్న రోజుల్లో మీరంతా తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. మీ ఇంటి ఆడబిడ్డగా ఒక్క అవకాశం కల్పించినట్లైతే ఈ ప్రాంత అభివృద్ధికి ఆహర్నిశలు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు షంషేర్, దాముక ఉదయ్, శ్రీనివాస్, పాష, అన్వర్, శీను, షమీం, బిపాష, రెవెళ్లి పద్మ, మైముద, రజియా బేగం తదితరులు పాల్గొన్నారు

## నవంబర్ 30లోపు సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

- గడువులోగా డెలివరీ చేయకుంటే తగు చర్యలు తప్పవు
- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్



పెద్దపల్లి, అక్టోబర్ 13, (మనం ప్రతినిధి): ప్రభుత్వం నిర్ధేశించిన గడువు నవంబర్ 30లోగా సీ.ఎం.ఆర్ రైస్ డెలివరీ సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ అన్నారు. శుక్రవారం సమీక్షిత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్, సీ.ఎం.ఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు సకాలంలో ఖరీఫ్ 2022-23కు సంబంధించి సీ.ఎం.ఆర్ గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సీ.ఎం.ఆర్ రైస్ బాకీ ఉన్న మిల్లర్లు నవంబర్ 30 తేదీలోగా తప్పని సరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశిత సమయంలో లక్ష్యాలు చేరుకొని రైస్ మిల్లులపై తగిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగంపెంచి లక్ష్యం మేరకు సీ.ఎం.ఆర్ రైస్ డెలివరీ చేయాలని, వానాకాలం పంటకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ రైస్ డెలీవరీ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సీ.ఎం.ఆర్ రైస్ డెలివరీ బాకీ ఉన్న మిల్లులకు ఖరీఫ్ 2023-24 సీజన్ ధాన్యం కేటాయించడం జరగదని, సీ.ఎం.ఆర్ రైస్ ఎక్కువగా బాకీ ఉన్న మొదటి 10మిల్లర్లు గడువులోగా డెలివరీ చేయకుంటే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ఈసమావేశంలో జిల్లా మేనేజర్ సివిల్ సప్లై శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, మిల్లర్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



మంథని, అక్టోబర్ 13, (మనం న్యూస్) : మంథని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శుక్రవారం ఎన్ఎస్ ఎస్, మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎండి తాహెర్ హుస్సేన్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతికి సంప్రదా యాలకు ప్రతిబింబంగా నిలుస్తాయని ఆయన అన్నారు. దేవుని పూలతో పూజిస్తే ఆ పూలనే పూజించే పండుగ ఈ బతుకమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి గ్రామసర్పంచ్ ఎరుకల తిరుపతిమ్మ-రవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లక్ష్మీనారా యణ, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ పర్షయ్య, అధ్యాపకులు సతీష్, భరత్, అమర్నాథ్, ముకుందము, మానస, రజిత బోధనేతరులు పాల్గొన్నారు.

## రెస్క్యూ పోటీల విజేతలను అభినందించిన అడ్రియాల జిఎం



రామగిరి, అక్టోబర్ 13, (మనం న్యూస్) : రామగుండం -2 ఏరియాలోని మైన్స్ రెస్క్యూ స్టేషన్లో ఈ నెల 10, 11వ తేదీల్లో నిర్వహించిన, 52 వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలలో పాల్గొని మొదటి స్థానానిన కైవసం చేసుకున్న ఆర్జీ-3 ఏపిఏ మరియు ఆర్జీ-2 ఏరియా రెస్క్యూ బృందాన్ని అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కె. వెంకటేశ్వర్లు అభినిందించారు. ఇట్టి బృందంలో పాల్గొన్న ఏఎల్‌పి గనికి చెందిన కె. అనిల్ కుమార్ టీం కెప్టెన్, సభ్యులు పి. పవన్, ఆర్. శ్రీకాంత్, ఆలీ, రాకేష్, తిరుపతి, శ్యామ్‌లను శుక్రవారం ఏఎల్‌పి గని ఆవరణలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమునందు ఏపీఏజిఎం కే. వెంకటేశ్వర్లు, ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో రెస్క్యూ సిబ్బందికి మంచి గుర్తింపు ఉందని, భవిష్యత్తులో మరిన్ని బహుమతులను గెలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి కె. నాగేశ్వరరావు, రెస్క్యూ ఇంచార్జ్ మాధవరావు, ప్రాజెక్టు టి. రఘురాం, ఎస్ఓఎం కె. జనార్ధన్‌లతో పాటు ఇతర అధికారులు, రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## హమ్ ఆధ్వర్యంలో స్టీల్ కర్రీ బౌల్స్ , స్నాక్స్ పంపిణీ



కరీంనగర్, అక్టోబర్ 13, (మనం న్యూస్)హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని గాయత్రీ నగర్‌లో ఉన్న 'కపిల్ బాల కుటీర్ 'లో ఉంటున్న విద్యార్థులకు సంస్థ సభ్యురాలు కె ఆకాంక్ష జన్మదినొ సందర్భంగా 50 స్టీల్ కర్రీ బౌల్స్ , స్నాక్స్ (అరటి పండ్లు, బిస్కట్స్ ) ఉచితంగా అందజేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ, అంకిత భావం,సంకల్పం అనే మూడు లక్షణాలను అలవర్చుకోవాలని అప్పుడే మనం అనుకున్న రంగంలో విజయం సాధించగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకాంక్ష, శ్రీనివాస్, రమణ, శ్రీనాథ్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు ఖచ్చితంగా ఆధార్ ప్రామాణీకరణ పూర్తి చేసుకోవాలి

• అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 13, (మనం న్యూస్): రైతులు ఖచ్చితంగా ఆధార్ ప్రామాణీకరణ (బయోమెట్రిక్) పూర్తి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సజావత్ మోతిలాల్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వ్యవసాయ, మార్కెటింగ్, సి సి ఐ అధికారులు, రవాణా శాఖ, అగ్నిమాపక శాఖ, కొలతలు తూనికలు శాఖ, జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పతి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, పత్తి కొనుగోలు కార్యక్రమం ప్రారంభం కాబోతున్న సందర్భంగా కొనుగోలుదారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అధి కారులను ఆదేశించారు. జిల్లాలో 1 లక్షా 55 వేల 525 ఎకరాలలో సాగు చేయబడిందని, అంచనా దిగుబడి 14,30 లక్షల క్వింటాళ్ళు వచ్చే అవ కాశం ఉందని తెలిపారు, జిన్నింగ్ మిల్లుల యజమానులు ప్రభుత్వం ప్రక టించిన నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పత్తి దిగుబడి ఇతర రాష్ట్రా లకు తరలించడం కానీ, దిగుమతి చేసుకోవడం కానీ అనుమతి లేకుండా జరుగకూడదని, ఆ దిశగా రవాణా శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిన్నింగ్ మిల్లులలో ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కొలతలు తూనికల అధికారులు ఎలక్ట్రానిక్ కాంటాలను తనిఖీ చేయాలని, రైతులు తమ ఆధార్ అనుసంధానం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం లక్షెట్టిపేట, బెల్లంపల్లి, చెన్నూర్ కొనుగోలు కేంద్రాల పరిధిలో 7 మిల్లులను గుర్తించడం జరిగిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం. చేసుకొని కనీస మద్దతు ధరతో లబ్ధి పొందాలని తెలిపారు. రైతులు ఆధార్ ప్రామాణీకరణ (బయోమెట్రిక్) ప్రక్రియ పూర్తి చేసుకోవాలని, ఆధార్ అనుసంధానం చేయబడిన బ్యాంక్ ఖాతా సంఖ్యకు మాత్రమే డబ్బులు జమ చేయడం జరుగుతుం దని, రైతులు తమ బ్యాంక్ ఖాతాలకు ఆధార్తో పాటు మొబైల్ అనుసంధానంపై ముందస్తుగా నిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. ఆధార్ లేని వారు, ఆధార్ ఎన్రోల్ కాని రైతులు తక్షణమే ఆధార్ నమోదు కేంద్రంలో వివరాలు నమోదు చేసుకోవాలని, బ్యాంక్ ఖాతా, మొబైల్ నంబర్లను ఆధార్ అనుసంధానం కొరకు మీ-సేవ / ఆధార్ నమోదు కేంద్రం / బ్యాంక్‌లో సంప్రదించాలని తెలిపారు. అనంతరం ఆధార్ ప్రామాణీకరణ, అనుసంధానంపై రైతులకు అవగాహన కల్పించేందుకు రైతు వేదికలలో గోడప్రతులను మండల వ్యవసాయ, విస్తరణ అధికారులకు పంపిణీ చేశారు.పరిధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించనున్న నేపథ్యంలో రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. క్వింటాల్ పత్తికి 7 వేల 20 రూపాయలు, క్వింటాల్ వరిధాన్యం సాధారణ రకానికి 2 వేల 183 రూపాయలు, గ్రేడ్-ఎ రకానికి 2 వేల 203 రూపాయలగా ప్రభుత్వ మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వరిధాన్యం 1 లక్షా 57 వేల 443 ఎకరాలలో సాగు చేయడం జరిగిందని, రైతులు దళారుల బారిన పడి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో పత్తి, వరిధాన్యాన్ని విక్రయించి లబ్ది పొందేలా రైతులకు వివరించాలని తెలిపారు. మండల వ్యవసాయాధికారులు గ్రామాలలో వ్యవసాయ సాగు చేసుకున్న కౌలు రైతుల పూర్తి వివరాలు సేకరించి కౌలు రైతులుగా ధృవీకరించాలని తెలిపారు. పత్తి, వరి ,దాన్యం సరైన అనుమతులు లేకుండా జిల్లా నుండి తరలింపు, జిల్లాలోకి దిగుమతి జరుగకుండా చెకో పోస్టుల వద్ద సంబంధిత అధికారులతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. పత్తి, వరిధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని, కొనుగోళ్ళలో అవకతకలకు పాల్పడి నట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాలలో జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ గోపాల్, జిల్లా సహకార అధికారి కృష్ణ, తూనికలు-కొలతల శాఖ అధికారి, అగ్నిమాపక శాఖ అధికారి, సి.సి.ఐ. అధికారులు, మార్కెట్ కమిటీ కార్యదరులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, సంబంధిత అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాల ఇంటింటి ప్రచారం



రామకృష్ణాపూర్, అక్టోబర్ 13, (మనం న్యూస్): చెన్నూర్ నియోజకవర్గ అభ్యర్థి పీసీసీ సభ్యులు నూకల రమేష్,పీసీసీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి,క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో కృతనపల్లిలో 111వ రోజు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా నూకల రమేష్,రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె 6 గ్యారంటీ పథకాలు అమలులోకి వస్తాయని వాటి వల్లప్రతి మహిళకి 2500 రూపాయలు 500రూపాయలకే గ్యాస్ వంటి రైతులకు, ప్రజలకు ఉపయోగపడే ఎన్నో పథకాలు ఉన్నాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షుడు లాడెన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంత్ రవి,క్యాతనపల్లి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణ,నవీన్,రాజేష్ రాంసాయి, అరవింద్, రాకేష్, డుబ్బుల పోశం, వినయ్, లచ్చన్న, చరణ్, సోషల్ మీడియా కోకొర్డినేటర్ రెవెళ్లి శ్రీకాంత్, లచ్చక్క,లక్ష్మి, వెంకటమ్మ,లత తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ పనితీరును పరిశీలించిన జిఎం



మందమర్రి అక్టోబర్ 13, (మ నం న్యూస్)మందమర్రి ఏరియా లోగల సోలార్ ప్లాంటు పని తీరు ను మందమర్రి ఏరియా జనర ల్ మేనేజర్ ఏ.మనోహర్ పరిశీలిం చారు. శుక్రవారం మందమరి ఏరియాలోని 28. మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను సందర్శించి, పవ ర్ ప్లాంట్ యొక్క పనితీరును, పవ ర్ ప్లాంట్ యొక్క విధి విధానాలను యంత్రాల యొక్క వివరాలను సం బంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సోలార్ ప్లాంట్ యొక్క పనితీరు చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో జె.నాగరాజు ఏ.జి.ఎం ఇ. ఎం, ఎం.నాగరాజు నాయక్ ఎస్.ఇఇఎం, ఏరియా వర్క్ షాప్ ఇంచార్జ్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు నూతన దుస్తులు అందించిన కౌన్సిలర్ సుజాత



మంచిర్యాల, అక్టోబర్ 13, (మనం న్యూస్): దసరా పండుగను పురస్కరించుకుని 15 వ వార్డు కౌన్సిలర్ శ్రీరాముల సుజాత మల్లేష్ వార్డులోని మున్సిపల్ కార్మికులకు శుక్రవారం నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు యూత్ అధ్యక్షుడు కొత్తురి సంతోష్, వార్డు బిఆర్ఎస్ నాయకులు నాగరపు రాకేష్. బుధర్థి విజయ్, అనిల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఓపెన్ కాస్ట్ సిక్కా ప్రతినిధిగా బానేష్ నియామకం



మంచిర్యాల, అక్టోబర్ 13, (మనం న్యూస్ ): సింగరేణిలో సింగరేణి కాలరీస్ క్లరికల్ అసోసియేషన్ ను బలోపేతం చేయడంలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలో ఏరియా సిక్కా నాయకులు అన్ని గనులు, డిపార్టుమెంట్లలో ప్రతినిధులను, కమిటీ లను ఏ ర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా ఎస్.ఆర్.పి.-ఓ.సి.పి. గని పై శుక్రవారం ఏరియా వైస్ ప్రెసిడెంట్ సాంబయ్య అధ్యక్షతణ సమావేశాన్ని నిర్వహించారు. ప్రతినిధిగా గొల్ల బానేష్, గని పిట్ ప్రతినిధిగా మాటేటి కృష్ణలను నియమించారు. ఈ కార్యక్రమం లో ఏరియా కమిటీ నాయకులు ఏరియా కార్యదర్శి కె.శ్రీధర్, జి ల్లాల రవి, ఏరియా ఫైనాన్స్ సెక్రటరీ ,సీనియర్ అసిస్టెంట్, కా ర్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచిర్యాల గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగిరేయాలి

• ప్రభుత్వ విప్ బాల్క సుమన్



మంచిర్యాల, అక్టోబర్ 13, (మనం న్యూస్): మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరూ సమర్ధవంతంగా కృషి చేయాలని ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ పిలుపునిచ్చారు. మంచిర్యాల నియోజవర్గంలో పార్టీ టికెట్ ఇచ్చిన, ప్రస్తుత ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు గెలుపుకు పార్టీ శ్రేణులంతా సమిష్టిగా ముందుకు సాగాలన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా ఆయన ముందుగా మంచిర్యాల పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద రెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, ఎమ్మెల్సీ దండే విఠల్‌లతో కలిసి పాత్రికేయుల సమావేశంలో సుమన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ల ఆదేశాలతో రాబోయే ఎన్నికల ప్రచారానికి సంబంధించి సమాలోచనలు చేసినట్లు తెలిపారు. ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేయాల్సిన కార్యక్రమాలు, నాయకుల సమన్వయం తదితర అంశాలపై చర్చించామని, గ్రామ మండల మున్సిపాలిటీ స్థాయిలలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తామని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన ఈనెల 15వ తేదీన హైదరాబాదులో జరిగే సమావేశం తర్వాత ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నట్లు సుమన్ తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగరడానికి మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద రెడ్డి కి ప్రత్యేక బాధ్యతలు అప్పగించడం జరిగిందని అన్నారు. జిల్లాలో అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే సమర్ధవంతమైన నాయకుడు కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని, ఆయన గెలవాలని అన్నారు. మంచిర్యాల నియోజకవర్గ పట్టణం ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఇలాగే కొనసాగాలంటే సౌమ్యుడు నడిపెల్లి దివాకర్ రావు మళ్లీ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీలో పని చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా, పనిచేసే ప్రతి కార్యకర్తకు స్థానిక ఎన్నికల్లో మంచి అవకాశాలు కల్పిస్తామని, కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పనిచేసి మంచిర్యాల గడ్డపై గులాబీ జెండా ఎగిరేలా సమిష్టిగా, సమర్ధవంతంగా పని చేయాలని ఆయన కోరారు.ఇంకా ఈ సమావేశంలో పార్టీ మంచిర్యాల మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా కేటాయించాలి




నస్పూర్, అక్టోబర్ 13, (మనం న్యూస్): సింగరేణిలో విధులు నిర్వహించే కాంట్రాక్ట్ కార్మికులందరికీ సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల్లో వాటా కేటాయించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని డిపార్మెంట్లలో కాంటాక్ట్ కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి. బ్రహ్మానందం మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా చెల్లించాలని ఎస్సీసీడబ్ల్యు ,ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తున్నామని ఐన సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల పట్ల కనికరం చూపెట్టడం లేదన్నారు. వాస్తవంగా కాంట్రాక్టు కార్మికులకు పర్మనెంట్ కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించి ఉంటే సింగరేణి సంస్థకు లాభాలు ఎక్కడి నుంచి వచ్చేవో యాజమాన్యానికి తెలియదా అని ప్రశ్నించారు. సింగరేణిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఇవ్వడం వల్ల సింగరేణి సంస్థ కు లాభాలు వస్తున్నాయని, ఈ లాభాలను కేవలం పర్మనెంట్ కార్మికులకు మాత్రమే పంచుతున్నారని తెలిపారు. ఒకే లక్ష్యం ఒకే గమ్యం ఒకే కుటుంబం అని చెప్పుకునే సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు ఎందుకు లాభాల్లో వాటా కేటాయించడం లేదో తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, సదానందం, అప్పారావు, శంకర్, తిరుపతి, పల్లకొండ రాజయ్య, బాపు, సురేష్, అప్పలరాజు, రమేష్, బక్కన్న, గురువులు, రాజు, కిరణ్, ఈశ్వరరావు, కృష్ణ, సారయ్య, శోభ, పద్మ, రాజకళ, నరసమ్మ, నాగమణి, కోమల, లలిత, హైమా, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలి

• మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ డిమాండ్



మంచిర్యాల, అక్టోబర్ 13 (మనం న్యూస్): సింగరేణి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ డిమాండ్ చేసారు. బిజెపి మద్దతు తో సింగరేణి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ 'ఛలో ప్రగతి భవన్' ముట్టడి కార్యక్రమానికి ఉదయం హైటెక్ సిటీలోని ఆయన నివాసం నుండి కాంట్రాక్ట్ కార్మికులు, పార్టీ నాయకులూ పెద్ద ఎత్తున బయలుదేరారు. ఈ సందర్భంగా రఘునాథ్‌తో పాటు ఇతర బీజేపీ నాయకులను మంచిర్యాల పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం రఘునాథ్ మాట్లాడుతూ సింగరేణి కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన కేసీఆర్ ఇప్పుడు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వారికి కనీస హక్కు లు లేవని, ఇళ్ళు కూడా లేవన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేసారు. కోల్ ఇండియాలో హైపవర్ కమిటీ వేతనాలు ఇస్తుంటే సింగ రేణిలో మాత్రం చాలిచాలని వేతనాలు ఇచ్చి కార్మికులతో వెట్టి చాకిరి చేపించుకుంటున్నారని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కూడా లేదని ఈరోజు ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు వంగపల్లి వెంకటేశ్వర రావు, నాయకులు రజినిష్ జైన్, జీవి ఆనంద్ కృష్ణ, పానుగంటి మధు, బొడ్డున మల్లేష్, ముదాం మల్లేష్, అమిరిషెట్టి రాజు, బండి మల్లికార్జున్, తోట తిరుపతి, అశోక్, పచ్చ వెంకటేశ్వర్లు, మద్ది సుమన్, కురే చక్రి, రవనవేని శ్రీకాంత్, బద్రి శ్రీకాంత్, బింగి సత్యనారయణ, పచ్చ స్వప్న రాణి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉపకారవేతనాలకు 27 మంది 'మోడల్' విద్యార్థుల ఎంపిక



కొమురంభీం ఆసిఫాబాద్, అక్టోబర్ 13, (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలకు చెందిన 27 మంది విద్యార్థులు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ అందించే కేంద్ర ప్రభుత్వ ప్రతిభా ఉపకారవేతనాలకు ఎం పికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులలో 936 మార్కులకు పై గా సాధించిన 27మంది మెరిట్ ఆధారంగా ఇంటర్ బోర్డు విడుదల చేసిన ప్రాథమిక జాబితాలో ఎంపిక అయినట్లు తెలిపారు. ఎంపికైన వారిలో ఎంపీసీ గ్రూప్ నుండి ఎ.యశశ్రీ (976మార్కు లు), ఎం.ప్రణతి, ఆర్.అనూష, పి.ఇందు, ముద్దం రమ, దాసరి సుష్మిత, బురుగు ప్రియాంక, జాగిరి పూజిత, బైపీసి గ్రూప్ నుం డి కే.సుప్రియ (975), పొట్టె పావని, జే.కృష్ణవేణి, ఎం.మైథిలి, కే.అంజలి, ప్రసన్న లక్ష్మి, బి.వర్ష, చౌహాన్ అంకిత, ఎన్.వంశీ, జి.హారిక, ముస్కాన్ బేగం, హుమేరా ఆఫ్రీన్, ఎన్.శ్రీషా, ఎం పీసీ గ్రూప్ నుండి సామేర శిరీష (974), వేముల మానస, ఎ.ఆదర్శ్, ఎన్.సమత, సీఈసీ గ్రూప్ నుండి ఈ.నవిత (966), ఎన్. గౌతం ఉన్నారు. ఎంపికైన విద్యార్థులు డిగ్రిలో సంవత్సరానికి 10వేల చొప్పున, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో సంవత్సరానికి 20,00 0/- చొప్పున మొత్తం రూ.70 వేల ఉపకారవేతనం పొందడానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో విద్యార్థులు ఎంపిక కావడం పై ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,ఎస్ఎంసి చైర్మన్ ప్రేమ్ కుమార్, సభ్యులు, తల్లిదండ్రులు అభినందించారు.

## ఘనంగా గుండా మల్లేష్ వర్ధంతి



రామకృష్ణాపూర్, అక్టోబర్ 13, (మనం న్యూస్): రామకృష్ణాపూర్ సిపిఐ కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గుండా మల్లేష్ మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు, కార్యకర్తలు గుండా మల్లేశ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ లారీ డ్రైవర్ నుండి ఏంఎల్ఏ స్థాయికి ఎదిగిన గొప్ప నాయకులు గుండా మల్లేష్ అని పేర్కొన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయ న పేదల పక్షాన భూ పోరాటాలు చేశారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో సిపిఐ శాసన సభ పక్ష నేత హోదాలో పాల్గొని తన గళాన్ని వినిపించారని, శ్రీకృష్ణ కమిటీ ముందు తెలంగాణ వాదనను బలంగా వినిపించిన వ్యక్తి ఆయన అని తెలిపారు. బడుగు బలహీన వర్గాల కొరకు రైతు సమస్యలపై గిరిజనుల ఆదివాసుల హక్కుల కొరకు ఎన్నో పోరాటాలు చేశార న్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు నక్క వెంకటస్వామి, పెండ్యాల కమలమ్మ,మారపల్లి రవి, ఈరవేణ రవీందర్, మోతే రాయలింగు, మామిడాల సత్తయ్య, మోతుకుల రాజు, కారుకూరి రాయలింగు పాల్గొన్నారు.

## బిఎల్ఓలు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలి

• తహసీల్దార్ రాఘవేంద్రరావు



లక్షెట్టిపేట్, అక్టోబర్ 13, (మనం న్యూస్): బిఎల్ఓలు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్ రాఘవేంద్ర రావు మార్గనిర్దేశం చేశారు. శుక్రవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్ ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో నియమ నిబంధనలు పాటించాలన్నారు. ఫైనల్ ఓటర్ల జాబితాలో ఎవరి పేర్లు అయిన లేనట్లయితే వారి వద్ద నుండి ఫారం 6 తీసుకొని వెంటనే నమోదు చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో అర్హత కలిగిన ప్రతి వ్యక్తి పేరు తప్పని సరిగా నమోదు అయి ఉండాలని సూచించారు. ఏ ఒక్కరి ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దిశ నిర్దేశం చేశారు. ఓటరు జాబితా లో కొత్తగా నమోదు చేయటానికి అక్టోబర్ 31 వరకు అవకాశం ఉందని తెలియజేయజేశారు. అక్టోబరు 31 లోపు నమోదు చేసుకుంటే వారికి ఎన్నికలలో ఓటు వేసే అవకాశం ఉంటుందని వివరించారు.అర్హులైన వారికి ఓటుకు అవకాశం కల్పించాలని, అది పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని సవివరంగా బీఎల్ఓలకు వివరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కూడా బీ ఎల్ ఓలను హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయబ్ తహశీల్దారు, సూపర్ వైజర్స్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగడమే సింగరేణి లక్ష్యం

• సునిత మనోహర్

• సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కోర్సులు



మందమర్రి, అక్టోబర్ 13, (మనం న్యూస్): మందమర్రి ఏరియాలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా సమితి అధ్యక్షురాలు సునీత మనోహర్ స్థానిక ఇల్లందు క్లబ్బులో వృత్తి శిక్షణ కోర్సులనులు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటిషన్, జ్యూట్ బ్యాగ్స్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు అ.సునిత మనోహర్ మాట్లాడుతూ శిక్షణ తరగతులను ప్రారంభించిన్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. సింగరేణి సేవా సమితి ద్వారా మహిళలకు ఇస్తున్న కోర్సులను సద్వినియోగం చేసుకొని ఈ మూడు నెలలు సక్రమంగా నేర్చుకుని మీరు ఉపాధి పొందాలని అన్నారు మహిళలు స్వస శక్తితో ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఇలా కోర్సులు నేర్పించడం ఏ సంస్థలలో కూడా లేదనీ మన సింగరేణి యాజమాన్యం మన ఉద్యోగుల బాగోగులే కాక వారి భార్య పిల్లలే కాకుండా మందమర్రి ఏరియా లోని చుట్టుపక్కల గ్రామాల వారు కూడా తమ కాళ్ల మీద వారు నిలబడాలని ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నారు అన్నారు. జిఎం మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ద్వారా టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటిషన్ జ్యూట్ బ్యాగ్స్ కోర్సులను ప్రారంభించు కొంటున్నాం. అలాగే ఎప్పుడైతే స్త్రీ చక్కగా చదువుకుని ఆర్థికంగా కుటుంబానికి ఆసరాగా ఉంటుందో ఆ కుటుంబం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనే అవకాశం ఉంటుంది అన్నారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల కుటుంబాలు ఆర్థికంగా నిలబడడానికి ఈ శిక్షణ ఎం తో తోడ్పడుతుందని అన్నారు. అలాగే ప్రారంభిస్తున్న కోర్సులను సక్రమంగా వినియోగించుకోవాలని సంస్థ తరపున నా తరపున మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఖి.శ్యాంసుందర్, డివైపిఎం ఆసిఫ్, ఎస్ ఎస్ ఎస్ అండ్ సిసి కోఆర్డినేటర్స్ నెల్సన్, నరేష్, సేవా సభ్యులు, శిక్షణ టీచర్లు, మహిళలు, యువతులు పాల్గొన్నారు.

